**INFIDEL**
Ayaan Hirsi Ali

# మతగ్రహణం వీడింది

అనువాదం
**వెనిగళ్ళ కోమల**

# వరుసక్రమం

## మొదటి భాగం
## నా బాల్యం


| | | |
|---|---|---|
| 1. | వంశవృక్షం | 1 |
| 2. | రావిచెట్టు నీడలో | 4 |
| 3. | దేవుని సన్నిధిలో | 9 |
| 4. | అనాధలైన పిల్లలు, వైధవ్యం పొందిన స్త్రీలు | 17 |
| 5. | రహస్య స్థావరాలు, లైంగికత, సుకుమావికి వాసన | 21 |
| 6. | సందేహం, తిరస్కృతి | 37 |
| 7. | భ్రమ, మోసం | 48 |
| 8. | శరణార్థులు | 55 |
| 9. | మా నాన్న (అబ్బే) | 66 |


## రెండవ భాగం
## నేను స్వేచ్ఛా జీవిని


| | | |
|---|---|---|
| 10. | పారిపోయాను | 77 |
| 11. | పెద్దలు నన్ను నిలదీసారు | 89 |
| 12. | హవేయా | 98 |
| 13. | లీడెన్ | 114 |
| 14. | దేవుడిని వదిలివేయటం | 130 |
| 15. | బెదిరింపులు | 148 |
| 16. | రాజకీయాలు | 166 |
| 17. | థియోను చంపారు | 175 |
| | ముగింపు | 186 |

## మొదటి భాగం

# నా బాల్యం

## 1

## వంశవృక్షం

నాకు ఐదేళ్ళ వయసు. మా అమ్మమ్మ రావి చెట్టు కింద కూర్చొని ఎండు గడ్డితో చాపలల్లుతూ, నన్ను మా తాత ముత్తాతల పేర్లు, తెగల పేర్లూ వల్లించమనేది. 300 ఏళ్ళ నుంచి యిప్పటి మా తెగ - ఉస్మాన్ మహమ్మద్, వంశం దరోద్ వరకూ చెపుతూ పోయేదాన్ని. తప్పుపోతే బెత్తం ఝుళిపించేది అమ్మమ్మ.

అలా వంశ వృక్షం తెలుసుకుంటే మంచిది, శక్తినిస్తుంది అనేది ఆమె. సోమాలీలలో ఇది గొప్ప విశేషం. తల్లి తరపు వంశం గురించి నేర్చుకుంటే యింకా మంచిదనేది.

నేనూ మా అన్న మహద్, చెల్లి హవేయా అమ్మమ్మ ఆధ్వర్యంలో తాత, ముత్తాతల పేర్లు గట్టిగా వల్లించేవాళ్ళం. అదంతా మా తరానికి అనవసరమనిపించేది. ఆకాలంలో ఎడార్లలో నివసించే వారికి అవిపనికొచ్చేవేమో!

అమ్మమ్మ కథలు బాగా చెప్పేది. మధ్యలో ప్రశ్నలేస్తే నచ్చేది కాదామెకు. కథలు సంచార జాతుల వాళ్ళ గురించి, మంత్రగత్తెల గురించి, తన జీవితం, అనుభవాలూ బాగా చెప్పేది. కొన్ని కథలు భయపెట్టేవి. అయినా వంశవృక్షం కథలే మాకు వినాలనిపించేవి.

సాహసవంతులైన ఆడవారి గురించీ చెప్పేదామె. మా అమ్మ అలాంటి సాహస

వనిత అనేది. తమ పిల్లల్ని అపాయాల నుండి రక్షించుకోటం వారికి బాగా తెలుసు. అందరినీ నమ్మకూడదనే అమ్మమ్మ ఆడపిల్లలు ముఖ్యంగా అన్ని విషయాలలో జాగ్రత్త వహించాలనేది. వాళ్ళకేదైనా అగౌరవం జరిగితే వంశం పేరే చెడిపోతుందనేది.

మా సోమాలీ పెద్దలంతా ఎడార్లలో జీవించారు. ఆఫ్రికాలో సోమాలియా పేద దేశం. మా వంశం సంచారజాతి వాళ్ళు. నీళ్ళు, పచ్చదనం ఉన్న చోట గడుపుతూ స్థావరాలు మార్చేవాళ్ళు.

అమ్మమ్మ ఆర్టన్‌కి రెండవ భార్య. 8మంది అమ్మాయిలూ, ఒక అబ్బాయికీ తల్లి. వాళ్ళను మిగతా తెగల వారి నుండి కాపాడటం, పశువుల్ని జాగ్రత్తగా కాయటం ఆమె ఎంతో నేర్పరిగా చేసేదట.

మేము మొగదిషులో నీళ్ళూ, కరెంటు సౌకర్యాలున్న యింట్లో ఉండేవాళ్ళం. ఎడారి కష్టాలు మాకు తెలియవు. కథలు వినటం తప్ప. అమ్మమ్మకు నేనంత చురుకైన దాన్ని కాదనిపించేది. తన కూతుళ్ళకు నా వయసుకి అన్ని మెలకువలు నేర్పించాననేది.

మా అమ్మ ఆషా కూడా కథలు చెప్పేది. తాను కూడా ఎడారిలో తమ పశువుల కాపరిగా ఉండేదట. మగవారి దృష్టిలో పడకుండా జాగ్రత్తగా ఉండేదట.

అమ్మ తన 15వ ఏట ఎడారి జీవితం వదలి, ఓడ ప్రయాణం చేసి ఆడెన్ అనే పెద్ద పట్టణం చేరింది. అక్కడ ఆమె మారుటక్క ఖడీజా సాయంతో ఒక బ్రిటిషు ఆమె దగ్గర పనిమనిషిగా కుదిరింది. అక్కడే అమ్మ అన్ని పనులూ నేర్చింది. జీవితం పద్ధతిగా, క్రమశిక్షణతో గడపటం ఆమెకిష్టం. ఆమె 18వ ఏట, మా తాతయ్య ఆమెను ఒక వ్యాపారికిచ్చి పెండ్లి చేశాడు.

భర్త అంటే అమ్మ కిష్టంలేదట. అయినా అతనితో కువైట్‌లో ఉండగానే కొడుకు పుట్టాడు, పేరు మహమ్మద్.

మా తాత చనిపోయిన తరువాత అమ్మ భర్త నుండి విడాకులు కోరింది. సోమాలీ స్త్రీకి అలా అడిగే హక్కు లేదు. బంధువర్గం, అమ్మని పవిత్రమైన స్త్రీ

# 5

# రహస్య స్థావరాలు, లైంగికత, సుకుమావికి వాసన

1980లో నైరోబీకి చేరాం. కెన్యావాసులు దేవుడంటే నమ్మకం లేని వారంటూ అమ్మ, అమ్మమ్మ అక్కడ మేము నివశించిన 10 ఏళ్ళూ వాళ్ళని నిరశించారు.

నాన్న కెన్యాను ఎంచుకోటంలో అర్థం ఉన్నది. అక్కడ మా నాన్నకు శరణార్థిగా గుర్తించి ఆర్థిక సాయం అందింది. మాకు చదువులకు గ్రాంటు ముట్టేది. అక్కడ స్వేచ్ఛా పోరాటంలో పాల్గొనని ఒస్మాన్ మహమ్మద్ తెగవారు పోరాటానికి ఆర్థిక సాయం అందించేవారు. పోరాడే కుటుంబాలను ఆదుకునేవారు.

నాన్న సాధ్యమైనంత వరకూ మాతో గడపాలని నిర్ణయించుకున్నాడు. కాని అమ్మ నిత్యం పోట్లాడేది. ఎస్ఎస్‌డిఎఫ్‌కి నాన్న తన జీవితాన్ని అంకితం చేసి కుటుంబాన్ని నిర్లక్ష్యం చేశాడనీ, యితరుల సాయం మీద బతకటం మంచిది కాదనీ, నాన్న ఏదైనా వ్యాపారం చేసుకుని కుటుంబాన్ని పోషించటమే కాక, యితరులకు ధన సహాయం అందించవచ్చునేది.

నాన్న సయ్యద్ బర్రీ వ్యతిరేక పోరాటం ఆపటమనేది జరిగేది కాదని చెప్పాడు.

మొదట్లో సోమాలీలు ఎక్కువగా నివసించే ఎస్టిలే ఏరియాలో సోమాలీలు నడుపుతున్న హోటల్లో ఉన్నాం. తరువాత జూజారోడ్‌కి మారాం. కాస్త పేద ఏరియా. అక్కడి వారు మొక్కజొన్న పిండిని ఉడికించి ఉగాలీ అంటూ  తినేవారు. దానితో

సుకుమావికి అనే ఆకులు ఉడికించి తినేవారు. అది ఉడుకుతుంటే చాలా కంపుగా ఉండేది. ఏరియా అంతా వాసన, వికారమనిపించేది.

అమ్మమ్మ గొర్రెల్ని పెంచేది. అదొక కాలక్షేపం ఆమెకు.

నాన్న మమ్మల్ని ఇంగ్లీషు భాషలో బోధించే స్కూల్లో చేర్చాడు. అమ్మ ఆడపిల్లలు యింటిపట్టున ఉండటం క్షేమమని వాదించింది. నాన్న సహనం కోల్పోయి పిల్లల్ని బడిమాన్పిస్తే క్షమించను అని ఆమె మీద కేకలేశాడు. మాముగ్గురికీ వేరే వేరే రంగుల యూనిఫారం ఉండేది.

అక్కడ క్లాసుల బయట స్వాహిలి భాష మాట్లాడేవారు. అది నేర్చుకునేదాకా యిబ్బంది పడ్డాం. ఇంగ్లీషు వలన హోంవర్క్ కష్టంగా ఉండేది. నాకు లెక్కలొచ్చేవి కావు. టీచరు వేళ్ళమీద కొట్టేది ఎందుకు హోం వర్క్ చేయలేదని. ఏంజెలా అనే అమ్మాయికి మా అమ్మమ్మ గడ్డితో గట్టిగా అల్లిన స్కిపింగ్ తాళ్ళిచ్చి స్నేహం చేశాను. ఆమె తన లెక్కల హోంవర్క్ నన్నుకాపీ చేసుకోనిచ్చేది.

నైరోబీలోనే టైం ఎలా చెప్పాలనేది నేర్చుకున్నాను. రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు అన్నీ నేర్చాను. సౌదీలో ఇస్లామిక్ కేలండర్ వాడుతారు - అక్కడ 1399 అని సంవత్సరంరాస్తే, ఇథియోపియాలో 1972 అని రాసేవారు. కెన్యాలో ఇతర చోట్లా 1980గా రాసేవారు. అమ్మమ్మ కొలమానం - వయసు వర్షాకాలాల లెక్కతో చెప్పేది. నీడలు పొట్టిగా కనిపిస్తే, మధ్యాహ్నం అని లెక్కించేది. మరో రకంగా ఆమె ఎప్పుడూ కాలాన్ని కొలవలేదు.

నాకు ఇంగ్లీషు భాష పట్టుబడగానే ఒకలైబ్రరీని కనుగొన్నాడు. ఇంటికి పుస్తకాలు అరువిచ్చేవారు కూడా. బెస్ట్ లవ్డ్ టేల్స్ (బ్రదర్స్ గ్రిమ్‌ది) హాన్స్ క్రిష్టియన్ అండర్ సన్ కలెక్షన్లు మొదట చదివాను. ఆ కథలు అమ్మమ్మ చెప్పే భయంకరమైన వాటిల్లా లేవు. సీక్రెట్ సెవెన్స్, ఫేమస్ ఫైవ్, స్వేచ్ఛ గురించిన కథలు, సాహస కథలు, అమ్మాయిలూ, అబ్బాయిలూ సమమే అంటూ ఎన్నో చదివాను. నేను, హవేయా క్లాసు పుస్తకాల్లో వాటిని దాచి మరీ చదివేవాళ్ళం. ఆ కథలన్నీ హుషారు కలిగించేవి. నిజమేమో అన్న భ్రాంతి గూడా కలిగించేవి.

# 7

# భ్రమ, మోసం

మొగదిషులో విమానం దిగగానే అక్కడి ఎండ స్వాగతం పలికింది; నేను సంతోషపడిపోతుంటే మాతో ప్రయాణంచేసిన ఫరాగోరే పంపిన వ్యక్తి నా ఉత్సాహం చూసి నవ్వాడు. కాని మిగతాదంతా చాలా గోలగా అనిపించింది విమానాశ్రయం దగ్గర. టాక్సీవాళ్ళు చుట్టుముట్టారు మా కారులో ప్రయాణం చేయండి అంటూ. నా దేశం చేరాను అనే సంతృప్తిలో మిగతావన్నీ లెక్కచేయలేదు.

మొగదిషు చక్కగా ఉండేది అప్పుడు. ఇప్పుడు అంతర్యుద్ధాలతో రూపు మాసిపోయింది. మార్యన్‌ఫరా, మా నాన్న మొదటి భార్య యింటికి వెళ్ళాం. ఇష్టమున్నా లేకపోయినా ఆమె, ఆమె కూతుళ్ళతో ఉండటమే కుటుంబానికి మంచిదని అలా ఉండవలసి వచ్చింది. నా చుట్టూ నాలాంటి వ్యక్తులే తిరుగాడుతున్నారు. ఆడవాళ్ళు పూల డిజైన్లున్న దిర్హాలు ధరించి కనిపించారు. నా యింటికి చేరానన్న నిజం నాకు సంతృప్తినిచ్చింది.

మార్యన్ ప్రభుత్వ ఉద్యోగి. ఆమె పెద్ద కుమార్తె అర్రో వైద్యవిద్యార్థిని. చిన్నామె ఇజాబో ఆమెకు చాలా భిన్నంగా ఉంటుంది. పొడవు డ్రస్సుతో మత భావాలతో ఉన్నదామె.

మహద్ మొగదిషులోనే ఉంటున్నాడు. నాన్నను కలిశాడట. నాన్నతో

గడిపాడట. నాన్న సోమాలియాలోనే ఉన్నాడు అన్న వాస్తవం ఎంతో అండనిచ్చి నట్లయింది. ఆయన్ను చూడగలననే ఆశ చిగురించింది.

నైరోబీలో జనం పెందలాడే నిద్రకుపక్రమించేవారు. కాని మొగదిషులో రాత్రివేళల్లో లైట్ల కాంతిలో, షాపులన్నీ తెరచి ఉండి, జనం కుటుంబాలతో సహా రోడ్లమీద కనిపించేవారు. సోమాలియా కెన్యాకంటె పేదదేశమని అర్థమయింది.

మార్యన్ కూతుళ్ళు మేమంత తెలివైన వాళ్ళం కాదన్నట్టు వ్యవహరించేవారు. మా దగ్గరున్న పాశ్చాత్య డ్రెస్సులూ, వస్తువులూ వాళ్ళకి చాలా యిష్టం అయ్యాయి. హవేయాకి, వాళ్ళకి మధ్య అంత సంఖ్యత లేదు. వాళ్ళు హిందీ సినిమాలు (సీడీలు) చూస్తూ ఉండే వాళ్ళు. వాళ్ళకంటే మాకే ఎక్కువ హిందీ అర్థమయ్యేది.

మార్యన్ తన చిన్న కూతురు మీద మత ప్రభావం ఏదో తాత్కాలికమైనదనే భావించేది. ఖురాన్ క్లాసుకు నన్ను తీసుకెళ్ళింది. నాకు నచ్చలేదు. నేనామాట అంటే ఆమెకసలు నచ్చలేదు.

మహద్‌తో కలిసి అందరం బయటకెళ్ళేవాళ్ళం. మావాళ్ళ యిళ్ళకెళ్ళి పలకరించే వాళ్ళం. మహద్ స్నేహితుడు అబ్‌షీర్‌తో నాకు స్నేహమేర్పడింది. అతను ఒక చిన్న మసీదులో ఇమామ్. అక్కడ అతని లెక్చర్ విన్నాను. ఖురాన్ బాగా స్టడీ చేశాడనిపించింది. అతని ప్రభావం మహద్ మీద కూడా పనిచేస్తున్నది. నేనూ, అబ్‌షీర్ నెమ్మదిగా ఒకరినొకరు యిష్టపడటం జరిగింది. ముస్లిం బ్రదర్‌హుడ్ అక్కడ వేళ్ళూనుకుంటున్నది. అబ్‌షీర్ గురించి నేను చూపే శ్రద్ధ, నామాట మిగతా వారికి ఆశ్చర్యాన్ని కలిగించింది. ఒక ఆడపిల్ల అలా బయట పడకూడదు సోమాలీ సమాజంలో.

సోమాలియాలో మతం అంత ప్రముఖంగా ఉండదు. కాని ముస్లిం బ్రదర్‌హుడ్ నిజమైన ఇస్లాం స్థాపనకు కృషి చేస్తుంటే ఆ రెండు గ్రూపుల మధ్య విరోధాలు పొడసూపటం గ్రహించాను. సోమాలీలు పాశ్చాత్యుల మాదిరి ఇతరులతో కలవటం, ప్రేమించుకోటం యిష్టపడుతున్నారు. కాని బఖోల్‌సామ్ దానికి వ్యతిరేకతను ప్రచారం చేస్తున్నాడు.

రెండవ భాగం

# నేను స్వేచ్ఛా జీవిని

## 10

## పారిపోయాను

ప్రొద్దున్నే ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయంలో దిగాను. మా విమానాశ్రయాల్లో గడబిడకలవాటుపడిన వాళ్ళను ఈ విమానాశ్రయం అబ్బుర పరుస్తుంది. తమతమ సామాన్లను కార్ట్‌లో సర్దుకొని అందరూ పద్ధతిగా కదిలిపోతున్నారు.

నాకు అయోమయంగా ఉంది. నేను డసెల్‌డార్ఫ్ వెళ్ళాలి. నాటికెట్ మూనిక్ అని చూపుతున్నది. అది మార్చుకోవాలి. విమానాశ్రయం పెద్దగా ఉండటమే గాక అంతా ఒకేలా ఉన్నది. పల్లెటూరి గబ్బిలాయి అన్నట్లు అటూ ఇటూ తిరిగాను. వాళ్ళని వీళ్ళని అడిగాను.

నేను మా బంధువు ముర్సల్ దగ్గర ఉండి కెనడా నుండి వచ్చే నా వీసాకోసం ఎదురు చూడాలి. ఆయన్ని నేనింతవరకూ చూడలేదు. కొన్ని డాలర్లు డాయిష్ మార్కులలోకి మార్చుకున్నాను. అయనకి ఫోను చేశాను. ఒమర్ అనే ఆయన ఫోనెత్తాడు. అడ్రసు యిచ్చాడు. ముర్సల్ వ్యాపార పనిమీద నన్ను కలవలేక పోయాడు. అడ్రసు టాక్సీ డ్రైవరుకు చూపాను.

ప్రదేశం అంతా ఎంతో పరిశుభ్రంగా ఉంది. రోడ్లు, బిల్డింగులు, మనుషులూ - ప్రతిదీ ఆశ్చర్యాన్ని గొలిపింది. నైరోబీ హాస్పిటల్ తప్ప అంత శుభ్రమైన ప్రదేశం నేను మరల యిక్కడ చూస్తున్నాను. భవనాలు జామెట్రికల్ డిజైన్లు గుర్తు

చేస్తున్నాయి. సైన్ బోర్డులు ఇంగ్లీషు అక్షరాలలో ఉన్నా నాకు అర్థం కాలేదు. ఆల్జీబ్రా నేర్చుకుంటున్నట్లుంది.

మా అమ్మమ్మ బల్బు, వీడియో, రోడ్లమీద కార్లు మొదటిసారి చూసి నాలాగే అయోమయంలో పడి ఉంటుంది.

మర్సిడీస్ టాక్సీలు బారులుతీరి ఉన్నాయి. అవి మినిస్టర్లు, ధనవంతులు వాడటమే చూశాను లోగడ. డ్రైవర్ని అడిగాను నా ప్రయాణానికి ఎంత మీటరవుతుందని, అతను ఇంగ్లీషు మాట్లాడుతున్నాడు. షుమారు 20 మార్కులవుతుందన్నాడు. నా దగ్గర డబ్బులున్నాయి. పట్టణం అద్భుతంగా ఉంది.

ఒమర్ నేను కారు దిగగానే నాకిక్కడ సౌకర్యంగానే ఉంటుందన్నాడు. సోమాలీలు అర్థరాత్రి ఫోనుచేసి వచ్చి మమ్మల్ని తీసుకెళ్ళండి అంటారు. ఎక్కడున్నారో చెప్పలేరు. నేను టాక్సీ తీసుకుని తిన్నగా చేరటం అతను మెచ్చుకున్నాడు. నన్ను మొదట ఒక హోటలు రూముకి తీసుకెళ్ళాడు. మా రూము చిన్నదైనా అన్ని సౌకర్యాలూ ఉన్నాయి. అతి శుభ్రంగా ఉంది. టీ.వి. ఉన్నది. కప్పుకునే డూవెట్ నాకు వింతగా ఉన్నది. దీన్ని గురించి తరువాత హవేయాకు రాశాను. బాత్‌రూంలో వేడి నీళ్ళకు కరువు లేదు. స్నానం చేశాను. బాగా వెలుతురుగా ఉండటాన బయట ప్రపంచం చూద్దామని బయలుదేరాను. హోటల్ పేరు రాసుకున్నాను తప్పిపోతే పనికొస్తుందని.

నాకు టైము తెలియలేదు. ఒమర్ నన్ను డిన్నర్‌కి తీసుకెళ్ళటానికి వచ్చి, నేను ఎంతకీ రాకపోతే ఆతురత చెందాడు. తీరా నేను వచ్చేటప్పటికి రాత్రి 9గంటలు దాటింది. నా పరిస్థితి 'అలిస్ ఇన్ వండర్‌లాండ్'లా ఉన్నది. ఒమర్ చెప్పాడు. ఆ సీజన్‌లో ప్రొద్దుపోయిన దాకా వెలుతురుంటుందని, మిగతా అప్పుడు ఎప్పుడూ చీకటిగా ఉంటుందని. నన్ను చైనీస్ రెస్టారెంట్‌కి తీసుకెళ్ళాడు.

రోడ్ల పేర్లు చక్కగా రాసి ఉన్నాయి. ఎటు వెళ్ళాలన్నా తేలిక అవుతుంది. ఈ బోర్డులెవరు పెట్టారని అడిగాను. ఇది నాగరికత గల దేశం అన్నాడు.

ముర్సల్ మరు రోజు కలిశాడు. అతని భార్య జర్మన్. ఎవరినీ అతిథులుగా యింట్లో ఉంచుకోవటం ఆమెకిష్టముండదని నన్ను హోటల్‌లో పెట్టానన్నాడు. ఇక

# 12

# హావేయ

నాన్న నుండి ఉత్తరం అందుకున్న తరువాత చాలా కాలం బాధగానే గడిపాను. నేనెన్నుకున్న మార్గంలో ఒంటరిగానే పయనించాలి నేను. చలి తగ్గి వాతావరణం ఆహ్లాదంగా కావటం మొదలెట్టింది. డచ్ భాష కూడా కొంచెం ఒంటబట్టింది. సెంటర్‌లో ఉద్యోగులు  నన్ను సోమాలీ నుండి ఇంగ్లీషుకు బదులు, తిన్నగా డచ్‌లోకి అనువదించమని ప్రోత్సహించారు. కష్టం అనిపించిన చోట వాళ్ళు సాయం చేస్తామన్నారు. నా తప్పులు ఓపికగా దిద్దేవాళ్లు. నా ప్రయత్నం నాకూ తృప్తినివ్వసాగింది.

నేను కెన్యాలో చదివిన స్కూలు చదువు ఇక్కడ స్కూలు చదువుకు సమానంగా చూడాలని అర్జీ పెట్టుకున్నాను సిల్వియా సలహా మేరకు.

ఒకనాడు ఒక సోమాలీ అమ్మాయికి గైనిక్ (ఆడవారికి వచ్చే) సమస్య ఉంటే డాక్టరు దగ్గరకు సాయం వెళ్లాను. ఆమె జననాంగం పరీక్ష చేయవలసి వచ్చింది. ఆమె పరిస్థితి చూసి డాక్టరు షాక్ తిన్నాడు. ఆమె జననాంగాలు పూర్తిగా కుట్టేయగా అక్కడ మచ్చ తప్ప ఆయనకేమీ కనిపించలేదు. అలాంటి అతిగా కోసి కుట్టటాన్ని ‘ఫరూనీ’ అంటారు. ఉత్తర సోమాలీ ఇసాక్ అమ్మాయిలకు ఎక్కువగా అలా ‘సున్తీ’ చేస్తారు.

యూరోప్‌లో అమ్మాయిల 'సున్తీ'అనేది అసలు తెలియదు. డాక్టర్ల టీమంతా షాక్ తిన్నారు ఆ అమ్మాయిని చూసి.

నాకు ఒక పడకగది ఉన్న యిల్లు ఏర్పాటయిందని (ఎలాట్) లెటర్ ముట్టింది. కాని యాస్మిన్ నాతో ఉండవీలులేదన్నారు. రెండు పడకగదుల యింటికోసం అర్జీ చేయగా కొంతకాలానికి యిచ్చారు. యాస్మిన్‌తో సహా చేరిపోయాను. హన్నెకీ (కౌన్సిలర్) ఎలెన్ (సోషల్ వర్క్ విద్యార్థి - క్రిష్టియన్ వొకేషనల్ కాలేజీలో) తో పరిచయమయింది. మేము వీడియోలు అద్దెకు తెచ్చి చూసేవాళ్ళం. కలిసి ప్రొద్దున్నే నడిచే వాళ్ళం. పిక్‌నిక్‌లు ఏర్పాటు చేసుకునేవాళ్ళం. వాళ్ళ స్నేహితులు, వాళ్ల కుటుంబాలు కూడా నన్ను బాగా చూసుకునేవారు.

నన్ను పబ్‌కి తీసుకెళ్ళారు స్నేహితులు. అక్కడ వ్యక్తులు గుంపులుగా చేరి తాగుతూ, మ్యూజిక్‌కి మించిన గొంతులతో పెద్దగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. నాకేమీ అక్కడ అకృత్యాలు జరుగుతున్నట్లు అనిపించలేదు. నేనూ కోకాకోలా తాగుతూ వారి మధ్య గడిపాను. అలా పబ్‌లకు వెడుతుంటే అల్లానన్ను శపిస్తాడేమో అనుకునేదాన్ని. అయినా నేనేమీ తప్పుగా ప్రవర్తించనంతవరకూ నేను భయపడవలసింది లేదని సర్ది చెప్పుకునేదాన్ని. నాకు పబ్ అట్టే నచ్చలేదనుకోండి!

జెంటిల్‌మన్స్ కెనాల్ చుట్టుపట్ల చక్కటి యిళ్ళు ఉన్నాయి. రోడ్లు పరిశుభ్రంగా ఉండేవి. అటు నడకకు (వాక్) వెళ్ళేవాళ్ళం. ఈ దేశంలో అన్నీ సవ్యంగా పద్ధతిగా జరుగుతున్నాయి. మరికొన్ని గంటల ప్రయాణం చేసి వెళితే అక్కడి దేశాలలో అరాచకం, హింస, అంతర్యుద్ధాలు జరుగుతున్నాయి ఎందువల్ల?

హన్నెకీ నన్ను రెడ్‌లైట్ ఏరియా (శరీరాలతో వ్యాపారం చేసే వాళ్ళుండే) కు తీసుకెళ్ళింది. అక్కడి స్త్రీలు అర్ధనగ్నంగా విటులను ఆహ్వానిస్తూ కనిపించారు. నాకసలు నచ్చలేదు. నేనెరిగున్న హాలండ్‌కీ, యిక్కడ పరిస్థితికీ నాకు సామ్యం కనిపించలేదు. డచ్‌వారు నీతిబాహ్యంగా వ్యవహరిస్తారని నేననుకోలేదు. సోమాలీ వాళ్ళు డచ్ వాళ్ళను ఎన్నో విధాల తిట్టిపోస్తుంటారు.

నేనూ, ఎలెన్ వాళ్ళ క్రిష్టియన్ నమ్మకాలు, నీతి గురించి చర్చించేవాళ్ళం.

# 17

# థియోను చంపారు

సెప్టెంబరు 2004న ఒక మొరాకో వ్యక్తిని అరెస్టు చేశారు. అతను నా అడ్రసు సంపాదించి నా ఫోటో, థియో ఫోటో ఇంటర్నెట్‌లో పెట్టాడు. మేమిద్దరం చావాలన్నాడు. అల్లా భక్తులంతా సంతోషించవలసిన తరుణమన్నాడు. రిపోర్టర్స్ నాకు ఫోను చేసి చెపితే నాకా సంగతి తెలిసింది. థియోకి రక్షణ కావాలని ఆలోచించాను.

'సబ్‌మిషన్' ఫిల్మ్ చేసిన తర్వాత నేనూ, థియో ఫోనులో మాట్లాడుకోవటమే గాని కలవలేదు. నేను నా భయాన్ని వ్యక్తం చేస్తే, 'అయాన్ 15 ఏళ్ళుగా క్రిస్టియన్లు యూదులు, సోషల్ డెమోక్రాట్లు, ముస్లింలు, అందరూ నన్ను బెదిరిస్తూనే ఉన్నారు. నాకింతదాకా ఏమీ జరగలేదు, జరగదు కూడా' అన్నాడు.

నాకప్పటికి రెండేళ్ళుగా బాడీగార్డులు రక్షణ యిస్తున్నారు. థియో రక్షణ అవసరం లేదంటున్నాడు. ఏ రాత్రో, ఏ గల్లీలోనో అతని మీద దాడి చేసి కొడతారేమోనని భయపడుతున్నాను. కాని అట్లా తెగబడి చంపుతారని మాత్రం ఊహించలేదు.

విదేశీ మీడియా ఫిల్మ్ చూస్తామని నాకు ఫోన్లు చేస్తున్నారు. పార్లమెంటు రెండవ సమావేశానికి సిద్ధమవుతున్నాను. అంతా ప్రశాంతంగా ఉంటున్నది అని

అనుకుంటున్నాను. రాజకీయ వర్గాల్లో నాకు పరపతి పెరుగుతున్నది. మంచి స్నేహితులు ఏర్పడ్డారు. ఒకలాంటి సంతృప్తి నా జీవితంలో చోటు చేసుకున్నట్లు నాకనిపిస్తున్నది.

అన్ని విషయాలలో లేటవుతున్నాను. టైమును చక్కగా పద్ధతిగా గడపాలని నిశ్చయించుకున్నాను. ఏ పనులు అతిముఖ్యమో, ఏవి తక్కువ ప్రాధాన్యతగలవో నిర్ణయించుకుని, టైమ్‌టేబుల్ ప్రకారం పనులు చక్కబెట్టాలని గట్టిగా నిశ్చయించుకున్నాను. ఇది నవంబరు 1నాటి సంగతి. నవంబరు 2న త్వరగా ఆఫీసుకు చేరాను. నేను, నా పార్లమెంటరీ అసిస్టెంటు లిబరల్ పార్టీ ప్రెస్ సెక్రటరీ ఇన్ గ్రిడ్ కోసం ఎదురు చూస్తున్నాం. నా ఫోను ఫ్లాష్ అవుతూ ఉన్నది. పని వేళల్లో సెల్ ఫోనుకు ప్రాముఖ్యత తగ్గించాలనుకున్నా. నేను ఫోను స్టిల్ బటన్ నొక్కాను. ఫోను హ్యూగో నుండి, ఇంతకుముందు అతను నాకు పార్లమెంటరీ సెక్రటరీ.

ఇంతలో ఇంగ్రిడ్ కాల్ చేసింది. హ్యూగో ఫోను తీసుకో. థియో మీద ఎవరో దాడి చేశారట అన్నది.

లిబరల్ కాకస్ సెక్రటరీ ఆఫీసు పెద్దది. అక్కడ టి.వి. ఉన్నది. అక్కడకు పరుగెత్తాను. నాగార్డు బ్రామ్ (పార్లమెంటు బయట నిలబడి ఉన్నాడు)కు ఫోను చేశాను. అతన్ని థియో గురించి అడిగాను. థియో చనిపోయాడని చెప్పారు. రూముకొచ్చి గట్టిగా ఏడుస్తూ ఉన్నాను. ఇంగ్రిడ్ నా బాడీ గార్డ్సుతో లోనికి వచ్చింది. వాళ్ళు నన్ను వెంటనే అక్కడ నుండి తీసుకెళతామన్నారు. రక్షక భటులంతా నన్ను చుట్టుముట్టి పార్లమెంటు బయటకు తీసువచ్చారు. వాళ్ళంతా బులెట్ ప్రూఫులు ధరించి ఉన్నారు. నన్ను ఇంటికి చేర్చారు. అక్కడ ఇంకా చాలామంది పోలీసులు, యూనీఫాంలోనూ మఫ్టీలోనూ ఉన్నారు. ఎన్నో కార్లు, మరెన్నో తుపాకులు కనిపించాయి. టి.వి.లో షూటింగ్ వార్తలు చెబుతున్నారు. థియో శరీరంమీద తెల్లటి బట్ట కప్పారు. ఒక ముస్లిం థియోను చంపాడు. నాకు దుఃఖం కట్టలు తెంచుకు వస్తున్నది. నేను సబ్‌మిషన్ ఫిల్మ్ తీయటం వల్లనే థియో చంపబడ్డాడు. అతని చావుకు నేనే కారణమని బాధ నాలో సుడులు తిరుగుతున్నది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mata+Grahanam+Veedindi**

* * *